19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు : 8



## దేశంలో తెలంగాణకు గుర్తింపు తెచ్చింది కేసిఆరే...

- ఎన్నిక ఏదైనా ఎగిరేది గూలాబీ జెండానే
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ ఏపార్టీలో ఉన్నారు...?
- ఎన్నికల హామీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి
- పసుపుబోర్డుకు చట్టబద్ధత ఏది..?
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 16 :** దేశంలో తెలంగాణకు గుర్తింపు తెచ్చింది కేసిఆరేనని, రాబోయ్ కాలంలో ఎన్నిక ఏదైనా ఎగిరేది గూలాబీ జెండానే అని, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ ఏపార్టీలో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల హామీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పసుపుబోర్డుకు చట్టబద్ధత ఏదని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహాక సభ బుధవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్సీ కవిత హజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ పార్టీ మారితే బిఆర్ఎస్కు వచ్చిన నష్టమేమి లేదని, పార్టీ వెంట ఉండి నడిపిస్తేనే సంజయ్ ఎమ్మెల్యేగా గెలిచారని, పాతవీరు పోతే కొత్త నీరు వస్తుందని, ప్రజాక్షేత్రంలో ఎమ్మెల్యే సంజయ్ ను కాంగ్రెస్ పార్టీ పెంచుతామన్న పెన్షన్లు ఇస్తామన్న ఉద్యోగాలు ఎక్కడా అని నిలదీయాలన్నారు. అభివృద్ధి కోసమే పార్టీ మారానని ఎమ్మెల్యే చెబుతున్నారని, మాజీ సీఎం కేసిఆర్ ఇచ్చిన నిధులతోనే ఎమ్మెల్యే సంజయ్ జగిత్యాలలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేస్తున్నారని, పార్టీ మారిన తర్వాత జగిత్యాల అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకవచ్చారో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రజలపై మంచి అభిప్రాయం ఉంటే ఎమ్మెల్యే డా.సంజయ్ పార్టీ మారే వారు కాదన్నారు. సంజయ్ అసెంబ్లీలో జగిత్యాల అభివృద్ధి కోసం ఒక్క మాట కూడా మాట్లాడరన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి 16 మంది ఎంపిలు ఉండి కూడా కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు తీసుకరావడంలో

2లో

ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాల

## అభివృద్ధికి ప్రత్యేక సాయం అందించండి

- సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయండి
- కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్‌లకు బండి సంజయ్ వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రులు
- తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 16 :** ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాలను ఆధ్యాత్మిక విశ్రాంతి కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కోరారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ (SASCI) పథకం కింద నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. అట్లాగే సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈరోజు సాయంత్రం బండి సంజయ్ కుమార్ న్యూఢిల్లీలో రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్ లను వేర్వేరుగా కలిసి ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో పర్యాటకాన్ని అత్యవసరంగటా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ (SASCI) పథకం కింద ఆయా ప్రాంతాలకు నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. బండి సంజయ్ విజప్తిపట్ల గజేంద్రసింగ్ షెకావత్

2లో

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 16 :** వరి ధాన్యం కొనుగోలు వెంట వెంటనే జరిపి కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబధిత అధి కారులను ఆదేశించారు.బుధవారం మెట్ పల్లీ మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్ గ్రామాల్లోని ఐకెపి,పిఎసిఎస్ వరిధాన్యం కోనుగులు కేంద్రాలను సంబధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ప్పటి నుంచి ఎన్ని క్వింటాలు స్వీకరించారని సెంటర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యంలోని తేమశాతం పరిశీలించి వెంట వెంటనే తూకం వేయాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం రోజు వారీగా సెంటర్లోకు ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది అడిగి తెలుసుకొని కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని అధికారులకు సూచించారు. ధాన్యం

2లో

## మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
- బొప్పాపూర్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 16 :** రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పపూర్ లోని ఏఎంసీలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు బుధవారం ఏర్పాటు చేయగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్‌తో కలిసి బుదవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.రైతులు తాము పండించిన ధాన్యాన్నీ సమీపంలోని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. సరైన తేమ శాతంతో ధాన్యాన్ని నిర్వాహకులు సేకరిస్తారని వివరించారు. కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని, డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో మొత్తం 191 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రైతులకు ఐకెపి వారు ఉత్తమ సేవలు అందిస్తున్నారని వివరించారు. మిల్లర్లు ధాన్యం సేకరించకపోతే సమీపంలోని ప్రభుత్వ గోదాముల్లో నిల్వ చేస్తామని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్ మాట్లాడుతూ దళారులకు వరి ధాన్యం అమ్మి రైతులు మోసపోవద్దని ఐకెపీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన మద్దత్తు ధరను

2లో

## ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 16 :** మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను మెట్టుపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు.ఈ మేరకు మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఆవులు,గేదెలు 3నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని ఈ వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి ఈ వ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు.ఈ టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం, గర్భ స్రావం వంటివి జరగవనే అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమంని వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని మనీషా పటేల్ కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రమాదేవి, చిరంజన్, మోహన్, రాజారెడ్డి గోపి గౌడ్,ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రతి రైతుకు లాభం

**-కన్నాల సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పాలకుర్తి) ఏప్రిల్ 16 :** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రతి రైతుకు లాభం చేకూరుతుందని కన్నాల వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కన్నాల.సంఘ పరిధిలో గల కన్నాల, జిడి నగర్ బామ్లనాయక్ తండా, రాణాపూర్ ముంజంపల్లి,మారేడుపల్లి, ఉండేడ వరిధాన్య కొనుగోలు కేంద్రాలను సంఘ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరి బోనస్ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో ప్రేమ ఉండి ఇదో పథకాలను ప్రవేశ పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో , సంఘ డైరక్టర్లు రైతులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సంఘ డైరెక్టర్లు,మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు, సంఘ సెక్రెటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలి

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 16 :** రైతులు వారు పండించిన వరి పంట ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని రాయపట్నం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని గిన్నీ సంచులు కొరత లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు.ఇంకా ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, వైస్ ఛైర్మన్ సంగా నర్సింహులు, తిమ్మాపూర్ సహకార సంఘము చైర్మన్ సాయిని సత్తయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు రఫీ,కాంగ్రెస్ నాయకులు రాందేని మోగిలి తదితరులు పాల్గొన్నారు.

### ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాల

# అభివృద్ధికి ప్రత్యేక సాయం అందించండి

**మొదటి పేజీ తరువాయి...**
సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాజ్ నాథ్ సింగ్ ను కలిసిన సందర్భంగా సైనిక్ స్కూల్ ఏర్పాటుపై వినతి పత్రం అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణం లేదా సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ పాఠశాల లేని విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక యువత భారత సాయుధ దళాల్లో చేరాలన్న ఆసక్తి గణనీయంగా పెరిగినప్పటికీ, ఈ జిల్లాల్లో సైనిక విద్యకు అవసరమైన అవకాశాలు లేవని చెప్పారు."సైనిక్ పాఠశాలలు శిష్టాచారంతో, ప్రేరణతో, సేవాభావంతో కూడిన యువతను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సైనిక్ స్కూల్లో చేరిన విద్యార్థులు భవిష్యత్తులో భారత సాయుధ దళాల్లో చేరి గౌరవంగా దేశానికి సేవ చేస్తారు. సిరిసిల్ల లేదా హుస్నాబాద్‌లో ఇలాంటి పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాయకత్వ శిక్షణ అందే అవకాశం కలుగుతుంది. దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో దేశ జాతీయ ఏకతా, దేశభక్తి భావనను పెంపొందించే అవకాశాలున్నాయి"అని పేర్కొన్నారు. కేంద్రం సైనిక స్కూల్ ను మంజూరు చేస్తే భూమి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బండి సంజయ్ వినతిపట్ల సానుకూలంగా స్పందించిన రాజ్ నాథ్ సింగ్ సిరిసిల్ల లేదా హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అవకాశాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు

**మొదటి పేజీ తరువాయి...**
పొందాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని పేద ప్రజల కోసం సన్నబియ్యం తో పాటు అనేక సంక్షేమ పథకాలు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. రైతులను మహిళా స్వశక్తి సంఘాల మహిళలను లక్షాధికారులను చేయడం కోసం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని రైతులను ఇబ్బంది పెట్టకుండా కొనుగోలు చేపట్టాలని ఆమే కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి అఫ్జలి బేగం, డీఆర్డీఓ శేషాద్రి, తహసిల్దార్ సుజాత బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటే నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి డైరెక్టర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో తెలంగాణకు గుర్తింపు తెచ్చింది కేసిఆరే...

**మొదటి పేజీ తరువాయి...**
విఫలమయ్యారన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచడం లేదన్నారు. కళ్యాణలక్ష్మి సహాయంతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు మాట మార్చారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన పసుపుబోర్డుకు ఇప్పటి వరకు చట్టబద్దత లేదన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభ అంటే తెలంగాణ ప్రజల పండుగ అని, ప్రతి ఇంటి నుంచి ఒక్క రైనా రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, సీనియర్ నాయకులు ఓరుగంటి రమణరావు, నాయకులు గట్టు సతీష్, సమీండ్ల శ్రీనివాస్, శీలం ప్రియాంక ప్రవీణ్, ఆవారి శివక్షేసరి బాబు, వొల్లెం మల్లేశం, ఆనందారావు, దేవేందర్ నాయక్, మహిపాల్ రెడ్డి, అమీన్ ఉల్ హాసన్, రిజ్వాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కరీంనగర్ పక్కన ఏసిపి వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 16 :** వేసవి కాలంలో ప్రజలు ఇంటి బయట నిద్రిస్తుండడం వలన దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నం దున వాటిని నివారించేందుకు తీసు కోవాల్సిన కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు టౌన్ ఏసిపి వెంకటస్వామి తెలిపారు. వేసవికాలంలో రాత్రిపూట ప్రజలు వీలైనంత వరకు ఇంట్లోనే నిద్రించేలా చూసుకోవాలన్నారు. మీరు బయట నిద్రించినట్లయితే మీ ఇంటి ప్రధాన తలుపు మరియు ఇతర కిటికీలు గట్టిగా మూసివేయబడి ఉన్నాయని మరియు గొళ్లెం వేసి ఉన్నాయని నిర్ధారించు కోవాలని తెలిపారు.నగలు, డబ్బు మరియు ఇతర విలువైన వస్తువులను ఇంట్లో సురక్షితమైన స్థలంలో లేదా లాకర్‌లో ఉంచండి. రాత్రిపూట ఇంటి పరిసరాల్లో కొన్ని లైట్లు వెలుగుతూ ఉండేలా చూసుకోండి. చీకటి ప్రదేశాలు దొంగలకు అనువుగా ఉంటాయని ముఖ్యంగా కదలికను గుర్తించే సెన్సార్ లైట్లు ఏర్పాటు చేసుకోవడం మంచిదని ఆయన తెలిపారు.గేట్లు రాత్రిపూట మూసి వేయబడి ఉన్నాయని నిర్ధారించు కోవాలన్నారు.అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీ ఇంటి పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను గమనించిన ట్లయితే, వెంటనే మీ సమీపంలోని పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు.ఒకే చోట ఎక్కువ మంది గుంపుగా నిద్రపోవడం వలన దొంగలకు సులువుగా ఉంటుందని వీలైతే వేర్వేరు ప్రదేశాల్లో నిద్రించాలని సూచించారు.ఒకవేళ దొంగతనం జరిగితే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.మీ ఇంటి పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసు కోవడం వలన దొంగలను గుర్తించడం మరియు పట్టుకోవడం సులభమవు తుందని ఏసిపి తెలిపారు.ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వేసవి కాలంలో ఇంటి బయట నిద్రించేట ప్పుడు దొంగతనాలను నివారించవచ్చు మరియు మీ ఆస్తిని కాపాడుకోవచ్చని ఏసీపీ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలును కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చేయాలని ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించి గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఓ పిడి.రఘువరన్,జిల్లా కో కోపరేటివ్ డిసిఓ.మనోజ్ కుమార్,తహసీల్దార్ శ్రీనివాస్,మండల వ్యవసాయధికారి దీపిక,ఏపిఎం వియోచన,ఏఈఓ భూమేశ్వేర్,సంబంధిత అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడుకి మాతృ వియోగం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 16 :** రామగిరి మండలంసెంటినరీ కాలనీకి చెందిన టీబీజీకేఎస్ యూనియన్ ఆర్జీ-3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య మాతృమూర్తి గట్టమ్మ బుధవారం సాయంత్రం పరమపదించారు.హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని ఎర్రబెల్లి లో ఆమె మరణించారు.ఆమె మృతి పట్ల సెంటినరీ కాలనీ చెందిన టీబీజీకే యూనియన్, ఇతర యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు సంతాపం వెలబుచ్చారు. కాగా ఆమె అంత్యక్రియలకు సెంటినరీ కాలనీ నుండి పలువురు టీబీజీకేఎస్ నాయకులు మరియు తోటి కార్మికులు తరలి వెళ్లారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (16) :** కోనుగోలు కేంద్రలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టిరాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు.బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలోని యామపుర్ సహకారసంఘం అధ్వర్యంలో ఎర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రంను యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న, ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు ,స్ధానిక నాయకుల తొ కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి అమ్ముకోవాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన సుచించారు.రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సామాజిక ,సేవా కార్యక్రమాలలో ముందుండాలి

**-ఆర్మూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ అదికారి గుడ్ల రామకృష్ణ**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (16) :** యువత సామజిక ,సేవకార్యక్రమలలో ముందుడాలని ఆర్మూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ అదికారి గుడ్ల రామకృష్ణ అన్నారు. ఈసందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన బర్మ నాగేష్ అనే యువకుడు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో లో మృతి చెందగా అతని స్నేహితులు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు హెల్మెట్ ధరించి ఉంటే తమ స్నేహితుడు మరణించే వాడు కాదు అని ఈ పరిస్థితి ఇంకా ఎవరికి రాకూడదు అని యువకులలో చైతన్యం తీసుకురావడనికి బర్మ నాగేష్ స్మారక మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.గత వారం నుండి ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 16 గ్రామాల జట్లు పాల్గొన్నాయి.ప్రతీ మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా హెల్మెట్ ని బహుకరించారు.ఫైనల్ మ్యాచ్ లో గోధుర్ గ్రామం వేములకుర్తి గ్రామం తలపడగా చివరకు గోధుర్ గ్రామం విజేత గా నిలిచింది. టోర్నమెంట్ విజేత గోధుర్ జట్టుకు నిర్మల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడ్ల రామకృష్ణ ట్రోఫీ ని నగదు బహుమతిని అందించారు.టోర్నమెంట్ లో గెలిచిన నగదు బహుమతి ని గోధుర్ గ్రామ కెప్టెన్ గురుడు శ్రీకాంత్ మరియు జట్టు సభ్యులు అందరూ కలిసి వేములకుర్తి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో (ఎస్ సి కాలని) పిల్లల తాగునీటి అవసరాలకు వాటర్ ప్యూరిఫైర్ ని బర్మ నాగేష్ స్మారకర్తం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న, నాయకులు పెంట లింబాద్రి,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి గంగారెడ్డి, బుడుత సుదర్శన్ ,నాంపల్లి వెంకటాద్రి,తరి రామానుజం,కారం ఇంద్రయ్య,బుర్రి ముత్యం,గ్రామ యువకులు, ఫ్రెండ్స్ యుత్ సభ్యులు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అరె నరేందర్ , కల్లెడ నరేందర్, అరె సురేందర్,అన్నారపు రాకేష్ ,అరె అరుణ్,అరె సురేందర్, గొడిసెల వెంకటేష్,బస మహేందర్ ,పట్నం నవీన్,జాన్సన్, నితిన్,పెంట మహేష్,అరె రోహిత్ వివిధ గ్రామాల జట్ల సభ్యులు పాల్గొన్నారు.



# పాఠశాలల యుడైస్ వివరాల పరిశీలన



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 16 :** ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యాలకు సంబంధించిన యూ డైస్ సమాచారాన్ని థర్డ్ పార్టీకి చెందిన డి.ఎడ్ విద్యార్థుల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి మండలంలోని పాఠశాలలో సర్వే నిర్వహించారు. అయా పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు యూడైస్ ప్లస్(డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ పోర్టల్)లో బడులకు సంబంధించిన వివరాలు నమోదు చేశారు. ఈ సమాచారంపై విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం నుంచి సర్వే ప్రారంభించారు. ఈ నెల 22 వరకు ప్రక్రియ కొనసాగనుంది. జిల్లా విద్యాశాఖ ఎంపిక చేసిన పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, ఖాళీ పోస్టుల వివరాలు, మౌలిక వసతుల కల్పన ఎలా ఉంది వంటి వివరాలను యూడైస్ ప్లస్లో పొందుపరిచారు. ప్రభుత్వ బడుల్లో డైట్ విద్యార్థులు సర్వే చేపట్టారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాధికారులు బోనగిరి ప్రభాకర్, రామచంద్రం ల పర్యవేక్షణలో వెల్గటూరు మండలంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, ఎండపల్లీ మండలంలోని ఎండపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి వివరాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించారు. 'యూ డైస్ ప్లస్లో పొందుపరిచిన వాటికి, ప్రస్తుత పరిస్థితులకు మధ్య ఉన్న తేడా గుర్తించనున్నారు. సర్వేతో పారదర్శకత పెరుగుతుందనీ మండల విద్యాధికారులు పేర్కొన్నారు. వెలగటూరు మండలంలోని వెల్గటూర్, చెగ్యాం, ముక్కట్రావుపేట, పైడిపల్లి ప్రాథమిక పాఠశాలలు, వెలగటూర్, చెగ్యాం ఉన్నత పాఠశాలలు, కప్పారావుపేట, కిషన్ రావు పేట ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. కాగా ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి, కోడిపుంజులపల్లి, కొత్తపేట, పడకల్, గుల్లకోట ప్రాథమిక పాఠశాలలు, అంబారిపేటలోని ప్రాథమికోన్నత పాఠశాల, కొత్తపేట గుల్లకోటలోని ఉన్నత పాఠశాలలో ఈ సర్వే నిర్వహించనున్నారు. కార్యక్రమాల్లో సర్వే బృందం సభ్యులు ఎస్ మనీషా, ఓం సాగర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వైద్య వెంకటేశ్వర్లు, రాజరాణి, రజని తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యార్థులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 16 :** బుధవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులను పారమర్శించిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కొంతమంది చిన్నారులు అస్వస్థతకు గురైన విద్యార్థులను వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. వీలైనంత ఎక్కువగా మంచినీటిని తాగాలని సూచించారు. అనంతరం హాస్పిటల్ ను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,కోరుట్ల పట్టణ ఎన్ఎస్యుఐ అధ్యక్షులు షైక్ అమీర్, కోరుట్ల పట్టణ మైనర్టీ ప్రధాన కార్యదర్శి యండి ఫైసల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సుజిత్ రావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 16 :** మెట్ పల్లి పట్టణం లో సుజిత్ రావు నివాసం లో 4,60,000 రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు.వారితో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సెల్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,కల్లెడ గంగాధర్,మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ



**చురకలు ప్రతినిధి, మెట్టుపల్లి , ఏప్రిల్ 16 :** మండలం వెల్లుల్ల గ్రామంలో పశువైద్య , పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంని మెట్టుపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్, ఆత్మకూర్ పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఆవులు, గేదెలు, 3నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.ఈ వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి. ఈ వ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని, ఈ టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం, గర్భ స్రావం వంటివి జరగవని, ఇట్లాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమం ని వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని మనీషా పటేల్ కోరారు. కావున మూడు నెలల వయస్సు దాటిన దూడలకు, ఆవులు, గేదెలకు టీకాలు వేయించాలని సూచించారు. .ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రమాదేవి,చిరంజన్, మోహన్ పాడి రైతులు దూలూరు రాజారెడ్డి గోపి గౌడ్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆశలు భూ భారతిపైనే...!

**-పోర్టల్ మార్పుతో చిగురించిన ఆశలు**
**-ఇబ్రహింపట్నం మండలం లో 1900 సాదబైనమాలు**
**-సాదబైనమాలకు మెక్షంతో.. అన్నదాతకు లబ్ది**
**-ఇబ్రహింపట్నం రైతు వేదికలో అవగాహన కార్యక్రమం**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (16) :** తెలంగాణ రాష్ట్రం లో దరణి పోరటల్ గత కోంత కాలంగా ఉండగా భుముల వివరాలు తదితర సమస్యలు గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం భు భారతి ని నుతనంగా ఎప్రిల్ 14 న అందుభాటులోకి తిసుకుని వచ్చింది దింతో రైతుల సమస్యలు తిరనున్నాయి.రాష్ట్ర స్థాయి తో మండల కేంద్ర లలో అవగాహన సదస్సులు నిర్వహించి భు భారతి పట్ల అవగాహన చేసి ప్రజలకు, రైతులకు జిల్లా కలెక్టర్, ఆర్డీవో , తహశీల్దార్ సిబ్బంది కలిసి అవగాహన చేసి సమస్యలు పరిష్కారం చేయన్నారు.ఈమేరకు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్డిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపూర్, కేశాపుర్, కోజన్ కోత్తుర్,ఇబ్రహింపట్నం, అమ్మకపెట్, డబ్బ,వర్షకోండ, ఎర్రాపుర్, ఎర్రాపుర్ తండ గ్రామలలో ఇప్పటికే 2014 లో 1900 వందల మంది సాదబైనమాలకు దరకాస్తు చేసుకోనున్నరు.విరి సమస్యలు భు భారతి ధ్వార పరిషారం అవ్వనున్నాయి.

**భూభారతితో పరిష్కారాలు....**

ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశంఉంది. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేయడానికి ముందుభూముల సర్వే మ్యాప్ తయారీ. పెండింగ్ సాదాబైనామాల దరఖాస్తుల పరిష్కారం. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యూటేషన్ చేసే ముందు నిర్ణీతకాలంలో విచారణ. భూమిహక్కులు ఏవిధంగా సంక్రమించినా మ్యూటేషన్ చేసి రికార్డుల్లో నమోదు. పాస్ పుస్తకాల్లో భూమి పటం. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ. భూధార్ కార్డు జారీ. ఇంటిస్థలాలకుఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు.రైతులకు ఉచిత న్యాయసహాయం. గ్రామ రెవెన్యూరికార్డుల నిర్వహణ. మోసపూరిత హక్కుల రికార్డు మార్చి ప్రభుత్వం భూదాన్, ఆసైన్డ్, ఎండోమెంట్, వక్స్ భూములకు పట్టా పొందితే రద్దు చేసే అధికారం.

**భూభారతిలో అప్పీలు వ్యవస్థ.....**

తహశీల్దార్లు జారీ చేసే పాస్ పుస్తకాల్లో లేదా భూదార్ పై ప్రజాలకెవరికయిన అభ్యంతరాలుంటే రెవెన్యూనల్ అధికారి(ఆర్డీవో)కి అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టంలో సెక్షన్ 15,నిబంధన 14 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆర్డీవో ఇచ్చిన తీర్పు పైఅభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ కు రెండో దశలో అప్పీలు చేసుకోవచ్చు.ఆర్డీవో చేసిన మ్యుటేషన్ల పై లేదాఆర్డీవో చేసిన సాదాబైనామాల క్రమబద్ధీకరణపై ఎవరికయినా అభ్యంతరాలుంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకునేందుకు వీలుంది. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పైఅభ్యంతరాలుంటే భూమి ట్రిబ్యునల్లో అప్పీలు చేసుకోవచ్చు.ఇలా అప్పీలు చేసుకునేందుకు వ్యవస్థ ధరణి చట్టంలో అవకాశం లేక ప్రజలు చాలా ఇబ్బందులుఎదుర్కొన్నారు. ఈ ప్రధాన లోపాన్ని సవరిస్తూ భూ భారతి చట్టం లో ప్రస్తుతరాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అప్పీలు వ్యవస్థ కు అవకాశం కల్పించారు.

**రైతుల సమస్యల పరిషారంకోసం భు భారతి**

**ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్**

రైతుల తమ భుమి పైన ఉన్న పలు సమస్యలు ఉంటే వాటీ పరిషారంకోసం భు భారతి పోర్టల్ ధ్వార పరిష్కరించబడుతాయి.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డీవో శ్రీనివాస్ తహశీల్దార్ ,సిబ్బంది తో కలిసి మండలం లోని రైతులకు, ప్రజాప్రతినిధులకు ఇబ్రహింపట్నం రైతు వేదిక లో గురువారం అవగాహన కల్పిస్తున్నాం.ప్రజలు అవగాహన కోసం రావలి. పోర్టల్ ను పరిశిలించి.భుముల రిజర్వేషన్ ప్రకియను తెలుసుకోవాలి.



# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (16) :** రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు అన్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం యమాపూర్ గ్రామం లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేశారు .ఈ సందర్భంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు క్యాథం తిరుపతి రెడ్డి, పాక్స్ చైర్మన్ అంకత్ రాజన్న,మాజీ సర్పంచులు తలరి మనీషా,లక్కం నర్సక్క,నల్ల రమేష్ ,మాజీ ఉప సర్పంచ్ రాజ్‌కుమార్, దశరథ్, మాజీ ఎంపీపీ నేరెల్ల దేవేందర్,మాజీ ఎంపీటీసీ లు పొనకంటి వెంకట్, జలేశ్, వివేక వర్ధిని మహేష్, దేషెట్టి రాజ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్లు తిప్పిరీ అశోక్,గుమ్మల రమేష్, బూస రాజేశ్వర్, దామెర శ్రీను,రావుల. గణేష్, వేముల సుగునాకర్ రావు, గడ్డంశంకర్ రెడ్డి,బండి రాజేశ్, నాయినీ గంగాధర్, విఘ్నేష్,కాసా ప్రశాంత్ ,మోర్తాడ్ దేవరెడ్డి,కళ్లెం గంగారెడ్డి,నాగన్న,పెంట లింబద్రి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 16 :** మల్యాల మండలంలోని నూక పల్లి, రామన్నపేట మల్యాల, కొడిమ్యాల మండలం పూడూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సందర్శించారు. తూకం యంత్రాలు, తేమ యంత్రాల పనితీరు ను పరిశీలించారు.కల్లాల వద్ద సన్నాలు, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా ఏర్పాటు చేయాలని సూచించారు. సేకరించిన వివరాలను, మిల్లింగ్ కు పంపే ధాన్యం వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.నిర్దిష్ట తేమ శాతానికి రాగానే ధాన్యం కొనుగోలు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కట్టింగు, కోతలు లేకుండా కొనుగోళ్లు జరపాలని అన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు . 48 గంటల్లోగా రైతులకు ధాన్యం



వచ్చేలా ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు.

# ఐకెపి ధాన్యం సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ఏప్రిల్ 16 :** మెట్ పల్లి మండలం ఆత్మనగర్ ఐకెపి సెంటర్ లో ధాన్యం నిల్వలు మ్యాచర్ బాక్స్ గన్ని బ్యాక్స్ కొరత రైతులను మరియు అధికారులకు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్

# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (16) :** జగిత్యాల ఇబ్రహింపట్నం మండలం డబ్బా గ్రామంలో బుధవారం ఇబ్రహింపట్నం పశు సంవర్ధక శాఖ అదికారులు గ్రామంలో ని పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శైలజ, అసిస్టెంట్ అధికారి సుజాత ,సిబ్బంది తేజ , కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల సమావేశం




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గ్రామల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు,ప్రత్యేక అదికారులతో బుధవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో సాంబరి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్,ఆర్ డభ్యుఎస్ ఎఇ అఖిల్,మల్లేష్, ఎఇ పి ఆర్ అరుణ, ఎంపిఓ రామకృష్ణ రాజు , గ్రామపంచాయతీ ప్రత్యేక అదికారులు ,పంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల పట్ల అవగాహన కల్పించాలి

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 16 :** వార్షిక పరీక్షల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని మండల విద్యాధికారి రాఘవులు అన్నారు. బుధవారం రాయికల్ పట్టణ బాలుర పాఠశాలలో



2024-25 విద్యా సంవత్సర ఒకటి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వార్షిక పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.ఈనెల 9వ తేదీ నుండి సంగ్రహణాత్మక మూల్యాంకనం 2 వార్షిక పరీక్షలు జరుగుతున్నవని అందులో భాగంగానే తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, పరీక్షా పర్యవేక్షకులు గుండేటి తరంగిణి, చెరుకు మహేశ్వరశర్మ, మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది జే.రాజేశం, పుర్రె రమేష్, ఏనుగు రజిత, అర్షియాఫర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వసక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలోనే కొనుగోలు కేంద్రాలు

**-డిఆర్‌డిఓ శేషాద్రి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 16 :** వ్యవసాయ మంటే కష్ట మంటే తెలిసిన శ్వసక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలోనే కొనుగోలు కేంద్రాల నిర్వహన భాద్యతలను అప్పగించడం జరిగిందని డిఆర్‌డిఓ శేషాద్రి పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి,నారాయణపూర్ సింగారం, రాచర్ల బొప్పాపూర్ గుండారం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యం లో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డి ఆర్ డి ఓ శేషాద్రి, ఏఎంసి చైర్మన్ షేక్ సాబేర బేగం ఏఎం సి చైర్మన్ సాబేర బేగం, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఆర్‌డిఓ శేషాద్రి మాట్లాడుతూ జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో 191 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వసక్తి మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని



ఆయన చెప్పారు.రైతులకు ఐకెపి మహిళా సంఘాలు మహిళా సంఘాల కు రైతులు పరస్పర సహకారం అందజే యాలని ఆయన సూచించారు. కొను గోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు రైతులకు అందజేయాలని అదే విధంగా రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదని తూకంలో మోసాలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు.ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలు మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అటువంటి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు.వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని ఐకెపి సెంటర్లలో వరి ధాన్యము అమ్మి రెండు మూడు రోజుల లో తమ ఖాతాలో డబ్బులు జమ చేస్తుం దని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ రెడ్డి, డైరెక్టర్లు గుల్లపల్లి లక్ష్మారెడ్డి శెట్టిపల్లి బాలయ్య గణేష్ నాయక్ మండే శ్రీనివాస్ యాదవ్ సుడిది రాజేందర్ మేడిపల్లి రవీందర్,గంట చిన్న లక్ష్మీ బుచ్చయ్య గౌడు, కొండా పురం కృష్ణారెడ్డి,నాయకులు బండారి బాల్ రెడ్డి, బానోతు రాజు నాయక్ భాస్కర్ జాదవ్,లక్ష్మణ్ మాజీ సర్పంచు లు గొల్లపల్లి మల్లేశం , రవి గుప్తా, జజ్జరి మల్లయ్య ఉప సర్పంచ్ సిరిపురం మహేందర్ , దొమ్మాటి రాజు, దేవరాజు సిరిపురం నరేందర్, కొండాపురం పద్మా రెడ్డి,ఐకెపి సిఏ లు శ్వసక్తి మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 16 :** యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని షి టీం ఎస్సై లావణ్య అన్నారు.బుధవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపెల్లి లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం




ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్, మౌనిక మరియు భోరోసా కోఆర్డినేటర్ అశ్రీత, సపోటర్ అస్మా మరియు డైరెక్టర్ అశోక్ కుమార్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహం సందర్శించిన జిల్లా కలెక్టర్





**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 16 :** హుజురాబాద్ కేసి క్యాంపు వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఇక్కడ తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు ఎస్.ఏ -2 హిందీ పరీక్ష రాస్తుండడంతో కల్పించిన ఏర్పాట్లపై ఉపాధ్యాయులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్లోని గదులను, డైనింగ్ హాల్, కిచెన్ సందర్శించారు. వంట పాత్రలు బాగా శుభ్రం చేయాలని, నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయురాలు టి.శారద ఉన్నారు.

**మిషన్ భగీరథ గ్రిడ్ పరిశీలన**

హుజురాబాద్ కెసి క్యాంప్ పరిధిలోని మిషన్ భగీరథ గ్రిడ్, కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. ఇంట్రా, డివిజన్, గ్రిడ్ కార్యాలయ గదులను, ఇక్కడ ఏర్పాటుచేసిన ల్యాబ్ ను పరిశీలించారు. కార్యాలయ పరిధిలోని సిబ్బంది వివరాలను, ఫీల్డ్ సిబ్బంది విధులను అడిగి తెలుసు కున్నారు. వేసవికాలం దృష్ట్యా మిషన్ భగీరథ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, తాగునీటి సరఫరాలో సమస్యలను వెనువెంటనే పరిష్కరిం చాలని ఆదేశించారు. వీరి వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్ కుమార్, డివిజనల్ ఇంజనీరింగ్ నసీమొద్దీన్ ఉన్నారు.

**మున్సిపల్ కార్యాలయం సందర్శన**

హుజురాబాద్ పురపాలక సంఘం కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడ మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో పొడి చెత్తను సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. రిసోర్స్ పర్సన్లు పొడి చెత్త సేకరిస్తుండగా DRC ( డ్రై రిసోర్స్ సెంటర్ లకు) తరలిస్తున్న విధానాన్ని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కలెక్టర్ కు వివరించారు. ఆర్డిఓ రమేష్, రీసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంపై సారథి కళాకారుల కళా ప్రదర్శన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 16 :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములో ఎల్లారెడ్డిపేట మండలం లోని బొప్పాపూర్ గ్రామం బస్టాండ్ ఏరియా లో తెలంగాణ సాంస్కృతిక సారథి గడ్డం శ్రీనివాస్ కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి పోర్టల్ పారదర్శకంగా అక్రమాలకు ఏ విధమైన తావులేకుండా భూమి సమస్యలు శ్వాస్విత పరిష్కారం కొరకు ధరణి పోర్టల్ ఏర్పాటు చేయటం జరిగిందనీ మానవజాతి మనుగడకు మూలం చెట్లు పచ్చదనం ఎక్కడ ఉంటుందో అక్కడ ప్రజలు సుఖ సంతోషంగా ఉంటారు చెడు గాలిని పీల్చుకొని మనకు ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ ఇంటి ముందర పెంచుకోవాలని ప్లాస్టిక్ కవర్లను వాడకం ఆరోగ్యానికి హానికరమని బట్ట సంచులు వాడుకొని ప్లాస్టిక్ మహమ్మారిని మన రాజన్న సిరిసిల్లా జిల్లా నుండి తరిమి వేయాలని,వర్షకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని తగుజాగ్రతలు తీసుకోవాలని మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛత పాటించి ఈగలు దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్లాస్టిక్ నిషేధం పచ్చదనం స్వచ్ఛ ధనం పై గ్రామ ప్రజలకు పాటల ద్వార అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్య క్రమములో సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ గడ్డం శ్రీనివాస్ కళాకారులు శ్రీరాముల రామచంద్రం,ఎద్మల శ్రీదర్ రెడ్డి,గుగ్గిల్ల పర్ష రాములు,వంతడుపుల గణేశ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ యువక్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 16 :** సామాజిక కార్యకర్త, బీజేవైఎం రాష్ట్ర నాయకులు యువ క్రాంతి జన్మదినోత్సవాన్నిపురస్కరించుకొని శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కంటి వైద్యులు రమణ చారి హాజరై ముందుగా శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. తదనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు . శ్రీ యువ క్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు. అన్ని దానాల్లోకెల్లా రక్తదానమే గొప్పదని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి , నిండు ప్రాణాన్ని కాపాడడానికి రక్తదానం ఎంతో దోహదపడుతుంద న్నారు. శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన 44 మంది యువకులను డాక్టర్ రమణాచారి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తుమ్మల రమేష్ రెడ్డి గారు,ప్రమోద్ రావు ,భూపతి రావు గారు,శివాలయం అరుణ్, శ్యామ్,హరీష్,శివ పాల్గొన్నారు.

## గోకుల్ నగర్ ముత్యాల పోచమ్మ తల్లికి బోనాలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 16 :** రామగిరి మండలంకల్వచర్ల గ్రామ పరిధిలోనీ గోకుల్ నగర్ లో గల ముత్యాల పోచమ్మ ఆలయంలో ఇటీవల అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగింది. దానికి కొనసాగింపుగా బుధవారం గోకుల్ నగర్ లోని మహిళలందరూ బోనాలతో సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి ప్రజలందరు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల

**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 16 :** ఈ సీజన్లో సాగునీరందక పంటలు ఎండిపోయిన రైతులకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లించాలని, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండుమూడు రోజుల్లోనే వారి ఖాతాలో డబ్బులు జమచేయాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం కరీంనగర్ నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గంగుల ప్రారంభించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలి. లేనిచో ప్రభుత్వంపై త్రాగునీరు కోసం తిరుగుబాటు చేస్తాం.ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ఈ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా నష్టం చేసిందన్నారు ఎమ్మెల్యే గంగుల కమలాకర్.కరీంనగర్ నియోజకవర్గం లోని కొత్తపెల్లి మండలంలోని మల్కాపూర్, బద్దిపల్లి గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజున కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ప్రారంభించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు స్థానిక రైతులు, బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.పుష్పగుచ్చాన్ని అందించి శాలువాలతో సత్కరించారు.అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి,సంబంధిత అధికారుల



నుంచి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రెండు మూడు రోజులలోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు.నాణ్యమైన వడ్లను తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. మల్కాపూర్ గ్రామాన్ని నగరపాలక సంస్థలో విలీనం చేయడం ద్వారా ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కరువైందని ఎమ్మెల్యే గంగులకు స్థాని కులు మొరపెట్టుకున్నారు. అదేవిధంగా రైతుబంధు రాలేదని, సబ్సిడీ గ్యాస్ అందడం లేదని, తులం బంగారం ఇవ్వడం లేదని, కౌలురైతులకు రైతు భరోసా ఇవ్వటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గ ప్రాంతంలో ఇప్పుడిప్పుడే వరి కోతలు మొదలు పెట్టారని, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వరి కోతలు మొదలు కాలేదని, కరీంనగర్ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో ఆలస్యంగా నాట్లు వేస్తారని, తద్వారా కోతకు రావడానికి ఇంకా కొంత సమయం పడుతుందని, అయితే ఏప్రిల్ మొదటి రెండు వారాల్లో వరిపైరుకు చివరి తడి నీరు అందించాల్సిన అవసరం ఉండే దని కానీ.. ప్రభుత్వం నీరందించక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ సీజన్లో ఎండిన వరి పంటకు 500 రూపాయల బోనస్ ను చెల్లించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చివరి తడి వరకు నీరిచ్చామని, సమృద్ధిగా నీళ్లు ఉన్నందున వరి కోతలకు కూడా ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉండేదని తద్వారా ఆ రైతులు నీరు బంద్ చేయండి అని ఎన్నోసార్లు మాతో చెప్పుకునే పరిస్థితి గతంలో నెలకొందని వారు గుర్తు చేశారు. ఈ సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులనే నిండుకుండలా ఉండేవని, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నేడు వెలవెల బోతున్నాయన్నారు.రాను రాను పంట దిగుబడి తగ్గిపోతుందని,ఈప్రభుత్వం రైతులను అన్నిరకాలుగా నష్టం చేస్తుందన్నారు.అదేవిధంగా తగినన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ఆయా రైతుల ఖాతాల్లో రెండు మూడు రోజుల్లోనే డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా కరీంనగర్ నగర ప్రజలకు త్రాగునీటికి ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని,లేనిచో ప్రభుత్వం పై తిరుగుబాటు చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, బి ఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత - మహేష్, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్,మాజీ జడ్పీకోఅప్షన్ సభ్యులు సాబీర్ పాషా,మాజీ ఎంపీటీసీలు పండుగ గంగమ్మ -నర్సన్న, లసుమయ్య, ఉప్పు శ్రీనివాస్,మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మాజీ సూడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు ఉప్పు తిరుపతి, మనోజ్, రవి , బిఆర్ఎస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కు భరత్, బిఆర్ఎస్ నాయకులు కూన రంజిత్, గొల్లపల్లి వెంకటేశం, పల్లె రవీందర్ గౌడ్, గొల్లపెల్లి వెంకటేష్ సిపి, ఎనగంటి కృష్ణ కుమార్, నరహరి లక్ష్మారెడ్డి బాపు రెడ్డి, శ్రీరాం ధర్మయ్య, జక్కులచ్చయ్య, పల్లె జితేందర్ గౌడ్, తో పాటు రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితులకు భరోసా

**-మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 16 :** గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లి అక్కడే పనిచేస్తు మృతి చెందిన వారి కుటుంబాలకు నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ పరంగా ఎలాంటి పరిహారం అందడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు గల్ఫ్ సంక్షేమాన్ని చేర్చడంతో గల్ఫ్ మృతుల కుటుంబాల్లో ఆశలు చిగురించాయి. ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ దేశాల్లో ఏ కారణంతో మృతి చెందినా వారి కుటుంబీకులకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తోంది.ప్రభుత్వం ఏర్పడిన నుంచి 2024 అక్టోబర్ నాటికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 46 కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రభుత్వం అందజేసింది.

**ప్రభుత్వం అందిస్తున్న సాయం ఇలా...**



కువైట్,బెహరాన్,ఇరాక్,ఓమన్,ఖతర్,సౌదీఅరేబియా,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తదితర గల్ఫ్ దేశాలల్లో ఏదైనా కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం 2024 మార్చి లో నిర్ణయం తీసుకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 2023 డిసెంబర్ 7 తర్వాత మృతి చెందిన వారి కుటుంబాలకు సాయం చేయాలని నిర్ణయించారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రంలోని 15 జిల్లాల్లో 160 కుటుంబాలను గుర్తించారు.ఈ మేరకు జగిత్యాల జిల్లాకు రూ.1.40 కోట్లు ,రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ.60 లక్షలు,కరీంనగర్ కు రూ.20 లక్షలు విడుదల చేశారు.సాంకేతిక కారణాలతో సాయం అందని భాదిత కుటుంబాల వివరాలను సంబంధించిన తహసీల్దార్ల ద్వారా సేకరించి కలెక్టర్లు సమీక్షిస్తున్నారు.త్వరితగతిన సాయం అందేలా చూస్తున్నారు.ఈ మేరకు జగిత్యాల రూరల్ మండలంలో 5 మంది గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రూ.5 లక్షల చొప్పున ప్రొసీడింగ్ ఉత్తర్వులు అందజేశారు. అలాగే జగిత్యాల జిల్లాలో 31 మందికి ,రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వినతి మేరకు బొడ్డు బాబు (బావుసాయి పేట, ఆరిగేల శశికుమార్ (మరిపెల్లి)కుటుంబాలకు తొలి విడతగా సాయం అందించారు. 8 మంది, కరీంనగర్ జిల్లాలో 3 కుటుంబాలకు సంబంధించిన ఎమ్మెల్యేలు సాయం ప్రొసీడింగ్స్ అందజేశారు.

**భాదిత కుటుంబాలకు ప్రభుత్వం భరోసా..**

**హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా.**

ఉపాధి వేటలో ఊపిరి వదిలిన వారి కుటుంబాలకు నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ పరంగా ఎలాంటి పరిహారం అందలేదు.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ సంక్షేమం బాటలో గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందజేయడం భాదిత కుటుంబాలకు ఊరట కలిగిస్తోంది. సాంకేతిక కారణాలతో సాయం అందని కుటుంబాలకు సంబంధించిన తహశీల్దార్లు వివరాలు ఆర్డీవోల ద్వారా కలెక్టర్లకు ఎప్పటికప్పుడు సమర్పిసున్నారు.కలెక్టర్లు ఆ వివరాలను సమీక్షిస్తు త్వరితగతిన సాయం అందేలా చూస్తు భాదితులకు భరోసా కల్పిస్తున్నారు.

## హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 16 :** కరీంనగర్ జిల్లా హమాలి యూనియన్ సిఐటియు అనుబంధం వీణవంక మండల జనరల్ బాడీ సమావేశం, స్థానిక మండల కేంద్రంలోని మర్రి రవీందర్ అధ్యక్షతన బుదవారం నిర్వహించచడం జరిగింది.సమావేశానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్. హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ హాజరై మాట్లాడుతూ.. వీణవంక మండలం కేంద్రం తో పాటు మండల పరిధిలో పనిచేస్తున్న గ్రామాల హమాలి కార్మికులకు కూలిరెట్ల గడువు ముగిసిందని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీరెట్ల ఒప్పందం మండలంలోని రైతులు,వ్యాపార యజమాన్యాలతో చర్చించి నిర్ణయించడం జరుగుతుందని, ఏప్రిల్ 11వ తేదీతో పాత ఒప్పందం గడువు ముగిసినందున తిరిగి నూతన ఒప్పందం చేయాలని ఆయన కోరారు.అనేక సంవత్సరాల నుండి కార్మికులు పనిచేస్తున్నప్పటికీ కార్మికులకు పిఎఫ్, బోనస్, ప్రమాద బీమా సౌకర్యం యజమాన్యాలు కల్పించాలని, పని ప్రదేశాలలో ప్రమాదం జరిగితే యజమాన్యాల బాధ్యత వహించాలని, హమాలీ కార్మికుల శ్రమతో ప్రభుత్వాలకు లక్షల,కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న, హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంలో అమాలి కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, హమాలీ కార్మికులందరికీ ప్రభుత్వం చే గుర్తింపు కార్డు ఇచ్చి, హమాలీ కార్మికుల వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలైను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేడు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 16 :** కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని సహకార సంఘం కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్ తెలిపారు. 7: 30 సిద్దిపల్లె 8:00పెంచికలపేట 8:30నాగారం 9:00రొంపి కుంట 9:30గొల్లపల్లె 10:00 గుండారం 11:00సుందిళ్ల చందనాపూర్ 11:30 ఆయా గ్రామాల్లో ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి బ్యాంకుల ద్వారా డబ్బులు తీసుకోవాలని కోరారు.అలాగే రైతులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 16 :** ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు మంథని కి చెందిన ముసుగుల సురేందర్ రెడ్డి కుమారుని వివాహానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం హాజరయ్యారు. కరీంనగర్ జిల్లా ఎదిర గ్రామంలోని వాసుదేవ కన్వెన్షన్ హాల్లో ముసుకుల సురేందర్ రెడ్డి కుమారుడు వినయ్ రెడ్డి మరియు మౌనిక రెడ్డిల వివాహం జరిగింది. ఈ వివాహానికి హాజరైన శ్రీధర్ బాబు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ముసుకుల సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ తొట్ల తిరుపతి యాదవ్ కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు కమాన్ పూర్ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ముత్తారం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి వాజిద్ పాషా, నాయకులు భూంపల్లి రాజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు లల్లు తదితరులు పాల్గొన్నారు.

# నైని బొగ్గు బ్లాక్ సింగరేణి ఆధ్వర్యంలో ప్రారంభం

**-136 ఏళ్లకు పరాయి రాష్ట్రంలో సింగరేణి పరిశ్రమ అడుగులు**

**-9 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఒడిస్సాలో బొగ్గు బాయి ఏర్పాటు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 16 :** 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి బొగ్గు పరిశ్రమ తొలిసారిగా పరాయి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలను చేపట్టింది. బొగ్గు తవ్వకాల్లో సరికొత్త ఒరవడిని సృష్టించే దిశగా అడుగులు వేస్తూ మైలురాయిగా నిలుస్తోంది. ఇంతకాలం తెలంగాణ రాష్ట్రానికే పరిమితమైన సింగరేణి పరిశ్రమ ప్రస్తుతం ఒడిస్సా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ లను ప్రారంభించుకుంది. తెలంగాణ రాష్ట్రంలో 13 దశాబ్దాలుగా సింగరేణి బొగ్గు పరిశ్రమ బొగ్గు ఉత్పత్తి రంగంలో రారాజుగా పేరును సార్థకం చేసుకుంటూ.... థర్మల్ విద్యుత్ కేంద్రాలు నిర్మాణం చేసి విద్యుత్ ఉత్పత్తి రంగంలో కూడా తనదైన ముద్రను వేసుకుంది...2016 సంవత్సరంలో సింగరేణి కంపెనీకి ఒడిశా రాష్ట్రంలో బొగ్గు గని కేటాయింపులు జరిగినప్పటికీ.... వివిధ రకాల అనుమతుల పొందడంలో జరిగిన ఆలస్యం కారణంగా... సుమారుగా 9 సంవత్సరాల నిరీక్షణ తర్వాత సింగరేణి యాజమాన్యం స్వప్నం నెరవేరింది. బుధవారం సింగరేణి ఒడిషా రాష్ట్రంలో బొగ్గు గని తవ్వకాలు ప్రారంభం చేసుకోవడంతో సింగరేణి యాజమాన్యంలో ఆనందోత్సవాల్లో కనిపిస్తోంది. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా వర్చువల్ ద్వారా ప్రారంభం చేసుకోవడంతో సింగరేణి వ్యాప్తంగా సంతోషం వ్యక్తం అవుతుంది.

**సీఎం ప్రత్యేక చొరవతో......**

తెలంగాణ సీఎం ఎ.రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో ఒడిస్సా రాష్ట్రంలో కొత్త బొగ్గు గనుల నిర్మాణానికి మోక్షం లభించింది. నిర్మాణం పనులు ప్రారంభానికి 9 సంవత్సరాలు ఆలస్యమైనప్పటికీ అక్కడ తవ్వకాలను వేగవంతం చేస్తున్నారు. అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తుల నేపథ్యంలో గని ప్రారంభానికి మార్గం సుగమం అయింది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ ను బుధవారం రోజున బొగ్గు తవ్వకాలను ఘనంగా బొగ్గు తవ్వకాలను మొదలుపెట్టింది.

**నైనీ బొగ్గు బ్లాక్ విశేషాలు**

ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వితీయటానికి అవకాశం ఉంది.ఈ గని లో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నది.ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుంది. కనుక ఈ గని సింగరేణికి లాభదాయకమైనదే అని భావిస్తున్నారు.ఈ గనిలో మేలైన జీ - 10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తోంది. ఈ గనిలో, ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి , బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్ట్ లను అప్పగించారు .ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్ కు రవాణా చేసి ,అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నారు.అయితే ఈ ప్రాంతంలో గల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల వరకు రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది.నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారు. అయితే...దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి,320ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉన్నట్లు తెలుస్తోంది. ఒడిస్సాలో కొత్త బొగ్గు గని నిర్మాణం పనుల విషయంలో 9 ఏళ్లు నిరీక్షించిన ఎట్టకేలకు మార్గం క్లియర్ అయింది.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు న్యాయం

**-సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 16 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుంది అని కమాన్ పూర్ వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. బుధవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ మంత్రి ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఇలాంటి భాస్కర్ రావు మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తో కలిసి తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్ కలిసి ప్రారంభించారు. అనంతరం సింగల్ విండో చైర్మన్ భాస్కరరావు తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని, రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే వరకు అండగా ఉంటామని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి నాగేశ్వరరావు, లొంగకేసారం తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూరు, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, తోట చంద్రయ్య, ముత్యాల శ్రీనివాస్,ఏపిఎం స్వరూప రాణి, వివో అధ్యక్షురాలు స్వరూప , సిఎలు శోభారాణి,సుజాత , సింగిల్ విండో డైరెక్టర్ సైడ్ల సత్యం ,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కోలిపాక సారయ్య ఆర్ ఎల్ ఈ కొమురయ్య గౌడ్ కాటం సత్యం , ఉడుత శంకర్ , కందెపోషం పోషం, బంకు మల్లేశం,కాంగ్రెస్ బీసీ ప్రెసిడెంట్ వీరవేణి రాజమౌళి మరియు కాంగ్రెస్ నాయకులు,హమాలీ సంఘం,మహిళా సభ్యులు,రైతులు తదితరులు పాల్గొనారు.

# ఎన్‌సిసి శిక్షణతో విద్యార్థుల్లో సేవాభావం పెంపొందుతుంది

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 16 :** ఎన్ సిసి శిక్షణతో విద్యార్థుల్లో సేవాభావం, క్రమశిక్షణ పెంపొందుతుందని వివేకవర్ధిని పాఠశాల కరస్పాండెంట్ కైరంసత్యం అన్నారు.రాయికల్ పట్టణంలో వివేకవర్ధిని హైస్కూల్లో నిర్వహిస్తున్న ఎన్ సిసి శిక్షణ పొందుతున్న విద్యార్థులను వార్షిక తనిఖీలో భాగంగా కరీంనగర్ తొమ్మిదవ బెటాలియన్ ఆఫీసర్ సీఓ ఏ. కే జయంత బుధవారం పరిశీలించారు.ఎన్ సిసి శిక్షణతో దేశభక్తి,వ్యక్తిగత ధైర్యం, క్రమశిక్షణ, సేవాభావం పెరగడంతో పాటు ఎన్ సిసి సర్టిఫికెట్ భవిష్యత్తులో విద్య,ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుందన్నారు. చెడు అలవాట్లకు విద్యార్థులు పోకుండా ఎన్ సిసి శిక్షణ ఎంతో దోహదపడుతుందని తల్లిదండ్రులు విద్యార్థులను



ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుందారపు శ్రీనివాస్, ఉపేందర్, వై.వి రావు,మోర విజయ్,నవీన్, భీమేష్, మహేష్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పామాయిల్ పంట సాగుపై అవగాహన



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 16 :** కొడిమ్యాల మండల కేంద్రంలో పామాయిల్ పంట సాగు, లాభాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ అవకాశం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా పామాయిల్ సాగు చేపట్టాలని , ఈ పంట సాగు చేస్తే మంచి లాభాలు పొందవచ్చు తెలపడం జరిగింది. ప్రస్తుతం టన్ను ధర సుమారు 21000 మద్దతు ధర ఉందని, ఈ ధరతో సరాసరి రైతుకు లక్ష యాభై వేల నుంచి రెండు లక్షల వరకు గిట్టుబాటు ఉంటుందని తెలుపడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి మొక్కకు 90శాతం రాయితీతో 20 రూపాయల చొప్పున ఎకరానికి 57 మొక్కలకు గాను 1140 డిడి కట్టి పామాయిల్ సాగుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. డ్రిప్ పరికరాలకు పెద్ద రైతులకు 80శాతం , చిన్న సన్నకారు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీ కలదన్నారు. ఆయిల్ పామ్ 1993 చట్టం ప్రకారం ప్రతి గేలను రైతు నుంచి కొనుగోలు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అవకాశం ఉన్న ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేసి లాభాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్ , ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, లోహియా కంపెనీ ప్రతినిధి ఎన్ .అనిల్, రైతులు పాల్గొన్నారు.

# ఎంపీహెచ్ఏ నియామక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

**-ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కు హెల్త్ ఉద్యోగుల వినతి**



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 16 :** ఎం పీ హెచ్ ఏ (మహిళా ) రెగ్యులర్ రిక్రూట్మెంట్ లో జరిగిన వ్రాత పరీక్ష అనంతరం జరుగాల్సిన నియామక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలనీ తెలంగాణ వైద్య, ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్ణాటి సాయిరెడ్డి, గాండ్ల మధురిమలు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ మెడికల్, పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్ -1 రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ రిక్రూట్ మెంట్ విషయమై ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్. వి కర్ణన్, ఎం హెచ్ ఎస్ ఆర్ బీ బోర్డ్ చైర్మన్ గోపీకాంత్ రెడ్డి లను కల్సి పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశామని రాష్ట్ర మహిళా ఏఎన్ఎం ల సంఘం నాయకురాలు గాండ్ల మధురిమా తెలిపారు. ఈ సందర్భంగా మధురిమా మాట్లాడుతూ గత డిసెంబర్ లో జరిగిన వ్రాత పరీక్ష ఫలితాల విషయంలో ప్రభుత్వం పలు అంశాలను పరిశీలించలన్నారు. 2018 రిక్రూట్మెంట్ లో రెగ్యులర్ అయి న 150 మంది మళ్ళీ పరీక్ష రాసిన వారికీ ప్రభుత్వం వేయిటెజ్ మార్కులు నిలిపివేయాలన్నారు. గత నవంబర్ నెలలో వైద్య ఆరోగ్యశాఖా మంత్రి కాంట్రాక్ట్ ఏఎన్ ఎం లతో జరిగిన సమావేశం లో ఇచ్చిన మాట ప్రకారం కొత్త గా శాంక్షన్ ఇస్తామన్న 332 పోస్టులకు ఆర్థిక శాఖ నుంచి పర్మిషన్ తెప్పించాలనీ కోరారు. నియామక ప్రక్రియ పూర్తి చేసేనాటికి ఖాళీలన్నీ ఇదే రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలనీ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చామని మధురిమ అన్నారు. సాధ్యమైనంత త్వరితగతిన నియామక ప్రక్రియ పూర్తిచేయాలని ఆమే ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, మధురిమ, శైలజ, రాజశ్రీ, చిలకమ్మ,లక్ష్మి కాంత, కవిత,విజయ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు

# శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఒలంపియాడ్లలో బహుమతులు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 16 :** విద్యార్థులకు ప్రాధమిక దశ నుండే వివిధ పోటీ పరీక్షలలో ముఖ్యంగా ఒలంపియాడ్లలో పాల్గొనే విధంగా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారికి వివిధ అంశాలలో పట్టు వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి వివిధ రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పోటీలలో ప్రధమ ర్యాంకులు సాధించడంపట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే వివిధ సంస్థల వారు నిర్వహిస్తున్నట్టు వంటి ప్రతిభా పాటవ పోటీలలో



పాల్గొనే విధంగా వనరులను అందించాలని చెప్పారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థుల పోటీ తత్వాన్ని అలపర్చడంలో కృషి చేయాలని మరియు ఉపాధ్యాయులకు తోడ్పాటునందించి వారి పిల్లల సర్వతోముఖాభివృద్ధియే ప్రధాన ధ్యేయంగా ఉండాలని వారు కోరారు. ఈ క్రమంలో పాఠశాల స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను ఇటీవలకాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మ్యాథ్స్, సైన్స్, జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ మరియు రీజనింగ్ ఆప్టిట్యూడ్ ఒలంపియాడ్లలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చడమే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించారని హర్షం వ్యక్తం చేస్తు విజేతలందరికి పుష్ప గుచ్చాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. పాఠశాలకు చెందినటువంటి పి. శ్లోక, 9వ తరగతి, ఇంగ్లీష్ ఒలంపియాడ్లో స్టేట్ 1వ ర్యాంక్, యం.డి అబ్దుల్ అర్హాన్, 7వ తరగతి, జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్లో స్టేట్ 4వ ర్యాంక్, జి. సాయి సంహిత్, 9వ తరగతి, మ్యాథ్స్ ఒలంపియాడ్లో స్టేట్ 4వ ర్యాంకు, యం. శివేన్ రెడ్డి, 8వ తరగతి, మ్యాథ్స్ ఒలంపియాడ్ లో స్టేట్ 4వ ర్యాంకు, డి. స్నిగ్ధాశ్రీ, 5వ తరగతి, మ్యాథ్స్ ఒలంపియాడ్ స్టేట్ 1వ ర్యాంకు, ఎ. వాన్మయి, 5వ తరగతి, మ్యాథ్స్ ఒలంపియాడ్లో స్టేట్ 5వ తరగతి మరియు కె. సాన్వి, 5వ తరగతి, సైన్స్ ఒలంపియాడ్లో స్టేట్ 5వ ర్యాంకుతో టాపర్స్ నిలిచారని మరియు ఇతర విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రధమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

**-ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలి**

**-ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ మల్లన్న**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 16 :** ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను అడవుల నుండి వెళ్లగొట్టే ప్రయత్నాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిపికొట్టాలని ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న పిలుపునిచ్చారు. అలాగే దండకారణ్యంలో ఆదివాశిలపై దాడులను వెంటనే అపాలని మల్లన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రస్తుత జగిత్యాల కేంద్రంలో ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 20 న కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ



సభ కరపత్రాన్ని నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక, మిడ్కో వరకు దాడులు,హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు, మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుందన్నారు. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ ఎమ్మెల్యే, సిపిఐ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సంబశివరావు, సి ఎల్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామిలు పాల్గొంటున్నారని మల్లన్న తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన, విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కో కన్వీనర్ లు గుమ్మడి కొమురయ్య , రామిళ్ల బాపు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, టీ జే ఏ సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు పొన్నం రాజమల్లయ్య, ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ, ఏ ఐ టీ యు సి జగిత్యాల టౌన్ ఇంచార్జి సిపిఐ నాయకులు వెన్న మహేష్, భారత్ బచావో జగిత్యాల జిల్లా నాయకులు పిట్టల నారాయణ,మేడి రాజగౌడ్,ఎండి ఖయ్యుమ్, తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ పై ఎంఓయూ చేసుకున్న హెచ్ఆర్డీ జీఎం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 16 :** సింగరేణిలో స్కిల్ డెవలప్మెంట్ పై ఎంఓయూ హెచ్ఆర్డీ జీఎం గుంజపడుగు రఘుపతి హైదరాబాదుకు చెందిన ఆర్.డి. ఎస్.డి.ఈ రీజినల్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు తో బుధవారం ఎం ఓ యు చేసుకున్నారు. సీ&ఎండీ నునవాత్ బలరాం,డైరెక్టర్ లు డీ.సత్యనారాయణ రావు,కొప్పుల.వెంకటేశ్వర్లు,ఎల్.వి.సూర్య నారాయణ ఆదేశాలతో రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ తో ఎం.ఓ.యూ కుదుర్చుకున్నామని జీఎం రఘుపతి తెలిపారు. పట్టణాలు,గ్రామాల చుట్టూ కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఇప్పటికే మందమర్రి, రామగుండంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలను ప్రారంభించమని తెలిపారు. త్వరలో భూపాలపల్లిలో ప్రారంభించాలని యోచిస్తోన్నామన్నారు. రీజినల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, జీఎం జి.రఘుపతి



ఎంఓయు ఫైళ్లను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం నారాయణరావు, ఆర్.డి.ఎస్.డి ప్రిన్సిపాల్ డి సుధాకర్ వైస్ ప్రిన్సిపాల్ వృషరుది ఉన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 16 :** పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు కోతిరాంపూర్, కట్టరాంపూర్ సెక్టార్ లోని త్రివేణి గోదావరి,ఆదర్శ ధరణి ఐసిడిఎస్,మెప్మాలఆధ్వర్యంలో పోషన్ పక్వాడా ప్రోగ్రాం లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ పోషన్ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధునిక కాలంలో రసాయనిక ఎరువుల వినియోగంతో పండించిన పంటల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు . అందువల్ల ఊర్లో ఇంటి వద్ద పండించిన కూరగాయలను తల్లులు , గర్భిణీలకు అందించాలని సూచించారు. ఆహారపు అలవాట్ల గురించి ఇంటింటికి వెళ్లి అవగాహన పెంచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తులు బరువులు పరీక్షించి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. పిల్లల వయసుకు తగినబరువు ,ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల



గురించి ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారం, బాలామృతం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని,పుట్టినగంటలోపు మురుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్య జీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించివివరించారు. పిల్లల్ని వీలైనంత వరకు ఫోన్లకు,సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని,వాటి వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, బిసి సతీష్ ,మెప్మా సీఈవో అంజలి, బిజెపి ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ మాసం గణేష్,ఆర్పి రమాదేవి అంగన్వాడి టీచర్లు,మహిళా సమాఖ్య సంఘ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 16 :** ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేవిదంగా ఉపాద్యాయులు చర్యలు తీసుకోవాలని ధర్మపురి మండల విద్యాధికారి సీతాలక్ష్మి సూచించారు. బుధవారం ధర్మపురి మండల ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో అత్యధిక సంఖ్యలో అడ్మిషన్లు నమోదు లక్ష్యంగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ధర్మపురిలో మండల విద్యాధికారిణి ఎస్.సీతా లక్ష్మి కాంప్లెక్స్ హై స్కూల్స్, ఎంఎన్ఓ ప్రధానోపాధ్యాయుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక సాంకేతిక బోధనోపకరణాల పరికల్పన వినియోగం, ప్రతి తరగతిలో స్మార్ట్ టీవీల ద్వారా కృత్రిమ మేధాశక్తి సమన్వయంతో విద్యాబోధన కల్పిస్తున్నామని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉపకారవేతనాలు, మధ్యాహ్న భోజనం,చక్కటి క్రీడా మైదానాలు , స్కిన్స్ ల్యాబ్ లు, గ్రంధాలయం, అన్ని వసతులతో పక్కా భవనాలు ఇంకెన్నో వసతులతో ఉత్తమ విద్యాబోధన, క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడే మొదలగు అంశాలకు ప్రభుత్వ పాఠశాలను అనుకూలమైన సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలిపి వచ్చే విద్యా సంవత్సరానికి వారి పిల్లల్ని చేర్చే విధంగా ప్రతి ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ధర్మపురి మండల స్థాయిలో అత్యధిక సంఖ్య లో విద్యార్థుల నమోదు చేయించే నేపథ్యంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల ఎంఎన్ఓ శంకరయ్య , కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు కే శ్రీనివాస్, కే. ప్రభాకర్ , మురళి తదితరులు పాల్గొన్నారు.